విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

AP 4PG 15 - 2- 2026 SUNDAY qxp_Layout 1 15-02-2026 05:41 AM Page 1

# అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5 శ్రీ సత్యసాయి
ఆదివారం 15 ఫిబ్రవరి 2026

# అంకెల గారడీతో చంద్రబాబు వెన్నుపోటు

- 'ఆత్మస్తుతి పరనిందకే' బడ్జెట్ పరిమితం
- సూపర్ సిక్స్ హామీల్లో ఆడబిడ్డ నిధికి మంగళం
- నిరుద్యోగ భృతి ఊసే లేని దుస్థితి
- ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలకూ మోసం
- అన్నదాతలను మరోసారి దగా చేసిన ప్రభుత్వం
- బ్రాండ్ చంద్రబాబుతో స్వర్ణాంధ్ర కాదు.. అప్పులాంధ్ర.. నేరాంధ్ర
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం




అనంతపురం, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)
ఆత్మస్తుతి పరనిందకే రాష్ట్ర బడ్జెట్ ప్రసంగం పరిమితం అయ్యిందని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2026--2027 బడ్జెట్ అంకెల గారడీగా మారిందని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్ హామీలను విజయవంతంగా అమలు చేశామని మంత్రి పయ్యావుల చెప్పడం మరోసారి ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో 19 ఏళ్ల నుంచి 59 ఏళ్లలోపు మహిళలకు ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెలా రూ.1500 ఇస్తామని చెప్పారని, బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు, లేని పక్షంలో ప్రతి నెలా రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని సూపర్ సిక్స్‌లో పెట్టి బడ్జెట్‌లో మాత్రం పైసా విదలచ్చలేదన్నారు. కీలకమైన హామీలు అమలు చేయకుండా సూపర్ సిక్స్ హామీలు విజయవంతంగా అమలు చేశామనడం చంద్రబాబు వెన్నుపోటుకు మరో నిదర్శనమన్నారు. గత ఎన్నికల సమయంలో వైఎస్ జగన్ కన్నా ఎక్కువ సంక్షేమం అందిస్తామని నమ్మించి ఓట్లేయించుకున్న చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు చివరకు మేనిఫెస్టోలో పెట్టిన హామీలనే అమలు చేయలేని పరిస్థితికి వచ్చారని తెలిపారు. "చంద్రబాబు వల్ల స్వర్ణాంధ్ర సాకారం అవుతోంది.. నారా లోకేష్ నాయకత్వంలో విద్యారంగం మెరుగవుతోంది.. పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామీణాభివృద్ధి పరుగు పెడుతోంది" అంటూ సొంత డబ్బా కొట్టుకున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గడిచిన 20 నెలల్లో ఈ రాష్ట్రంలో స్వర్ణాంధ్ర కాదు.. నేరాంధ్ర... అప్పులాంధ్ర.. కబ్జాంధ్ర.. దోపిడీఆంధ్ర సాకారం అయ్యాయని చురకలంటించారు. ఏరుదాటే వరకు ఓడ మల్లన్న.. ఏరుదాటాక బోడిమల్లన్న అనేలా చంద్రబాబు పాలన సాగుతోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి వైఎస్ జగన్ పేరు ఎత్తనిదే చంద్రబాబుకు పూట గడవడం లేదని.. చివరకు బడ్జెట్ ప్రసంగంలోనూ గత ప్రభుత్వం..గత ప్రభుత్వం అంటూ విమర్శలు చేయడానికే పరిమితం అయ్యారని విమర్శించారు. ఈ బడ్జెట్‌లో మరోసారి రైతులకు అన్యాయం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని 2024లో అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది ఎగ్గొట్టారన్నారు. గత ఏడాది బడ్జెట్‌లో రూ.6300 కోట్లు మాత్రమే కేటాయించి ఈ సారి రూ.6600 కోట్లు కేటాయించారన్నారు. వాస్తవానికి రాష్ట్రంలో 53.58 లక్షల మంది రైతులు ఉండగా సుమారు రూ.10,700 కోట్లు అవసరం అయితే బడ్జెట్‌లో కోత పెట్టారన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులను కూడా ఈ ప్రభుత్వం మోసం చేసిందని, 12వ పీఆర్సీ గురించి బడ్జెట్ ప్రసంగంలో కనీస ప్రస్తావన లేదని తెలిపారు. ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లలో పింఛన్లు అందిస్తామని మేనిఫెస్టోలో చెప్పారని, గడిచిన రెండు బడ్జెట్‌లలోనూ నిధుల కేటాయింపులు చేయలేదన్నారు. హంద్రీనీవా ద్వారా 40 టీఎంసీల కృష్ణాజలాలను తొలిసారిగా తరలించాం అని పయ్యావుల కేశవ్ అసెంబ్లీ సాక్షిగా పచ్చి అపద్ధాలు చెప్పారని, గతంలోనూ 40 టీఎంసీలు వచ్చిన విషయం కేశవ్‌కు తెలియదా? అని ప్రశ్నించారు. ఇది పేదల వ్యతిరేక బడ్జెట్ అని.. రైతులు, యువత, విద్యార్థి, మహిళలు, ఉద్యోగ, ఉపాధ్యాయులకు మరోసారి మోసం జరిగిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే రూ.3 లక్షల కోట్లకు పైగా అప్పు చేశారని.. తాజాగా బడ్జెట్‌లో ఈ ఏడాది మరో రూ.97 వేల కోట్లు అప్పు చేస్తున్నారన్నారు. దేశంలోనే ఏపీ నంబర్ 1 స్థానంలో ఉందంటే అది అప్పుల్లో మాత్రమేనని చురకలంటించారు

## దామోదరం సంజీవయ్య ఆదర్శనీయులు




అనంతపురం, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)
అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య గారి 105వ జయంతి మహోత్సవం కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, డిఆర్ఓ ఏ.మలోల, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, నాయిబ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, పద్మశాల వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ పి.లక్ష్మీ నరసింహులు, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి, బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పవన్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.రామ్మోహన్ రెడ్డి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ ఎ.బాలకొండయ్య, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా దామోదరం సంజీవయ్య గారి చిత్రపటానికి జెసి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు, డిఆర్ఓ, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

– ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య గారి 105వ జయంతి మహోత్సవం కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నామన్నారు. దామోదరం సంజీవయ్య గారు రాష్టానికి రెండవ ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తొలి దళిత ముఖ్యమంత్రి అని అన్నారు. 1920లో కుల వివక్ష ఎక్కువుగా ఉండేదని, వారు ఆనాడు పడిన కష్టాలను మాటల్లో చెప్పుకోలేమని, మన హక్కులు మనం కాపాడుకోవాలని, పేద కుటుంబంలో ఆయన జన్మించి ఎన్నో పదవులు చేపట్టారని, దామోదరం సంజీవయ్య గొప్ప నాయకుడు అని పేర్కొన్నారు. దామోదరం సంజీవయ్య ఆదర్శనీయులు అని అన్నారు. విద్యార్థులకు చదువు ఎంతో అవసరం.. కష్టపడి చదవాలి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

– ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య గారి 105వ జయంతి మహోత్సవం నిర్వహించడం జరుగుతోందని, ఇది సంతోషించదగ్గ విషయమన్నారు. ఒక పేద కుటుంబ నుండి వచ్చిన గొప్ప వ్యక్తి దామోదరం సంజీవయ్య అని, ఆయన ఎన్నో కష్టాలు, అవమానాలు పడ్డారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారన్నారు. ఎన్నో గొప్ప పదవులు అలంకరించారన్నారు. దామోదరం సంజీవయ్య ఆదర్శనీయులు అని అన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థినీ విద్యార్థులు బాగా చదివి ఉన్నత పదవులు అలంకరించాలని, ప్రభుత్వం ఎన్నో ప్రజాహిత, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.

– ఈ సందర్భంగా డిఆర్ఓ ఏ.మలోల మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య అడుగు జాడల్లో మనమందరం నడవాలన్నారు. ఈరోజు సమాజంలో అనేక అవకాశాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ నిజాయితీ, కృషి, పట్టుదలతో గొప్పవారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులు దాస్, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్య, వైద్య రంగానికి తీవ్ర అన్యాయం - వైసిపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

- విద్య రంగాన్ని విస్మరించిన కూటమి సర్కార్ బడ్జెట్
- ఫీజులు, పథకంలో కోత, బకాయిల ఎగవేత
- అటకెక్కిన నాడు నేడు,తల్లికి వందన పథకం కుదింపు
- రాష్ట్ర మోసపూరిత బడ్జెట్ పై మండిపడ్డ వైసీపీ రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ వై. ప్రణయ్ రెడ్డి



ఉరవకొండ, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి తనయుడు వైసిపి రాష్ట్ర యువనేత వైసిపి విద్యార్థి విభాగం రాయలసీమ వర్కింగ్ ప్రెసిడెంట్ వై. ప్రణయ్ రెడ్డి రాష్ట్ర కూటమి బడ్జెట్ పై అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం శాసనసభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విద్యారంగాన్ని విస్మరించిందని విద్యపై చేసిన కేటాయింపులు నామమాత్రంగానే ఉన్నాయి. విద్యారంగానికి కేవలం 9.5 శాతం మాత్రమే బడ్జెట్ లో నిధుల కేటాయింపులు చేసి చేతులు దులుపుకున్నదని ముఖ్యంగా ఫీజుల పథకంలో చేసిన కేటాయింపులు విద్యార్థులకి తీవ్ర అన్యాయం చేసిందని గత బకాయిల గురించి ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. గత బకాయిలు ఈ విద్యా సంవత్సరంతో కలుపుకుంటే 8 వేల 900 కోట్ల రూపాయలు ఉన్నాయి. కానీ బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం కేవలం 3 వేల 836 కోట్లు మాత్రమే కేటాయింపులు చేసింది. మూడు రోజుల క్రితం బడ్జెట్ రిలీజ్ ఆర్డర్ ద్వారా 1200 కోట్లు విడుదల చేస్తున్నట్లు లోకేష్ చేసిన ట్వీట్ కేవలం ఒక ప్రకటనగా మాత్రమే మిగిలింది. బకాయిలు ఇవ్వకుండా పూర్తి నిధుల కేటాయింపులు విద్యపై చేయకుండా విద్యార్థుల్ని కూటమి సర్కారు తీవ్రంగా వంచించింది. ఉన్నత విద్యపై చేసిన కేటాయింపులు కేవలం రెండువేల 566 కోట్ల రూపాయలు మాత్రమే. విశ్వ విద్యాలయాలు, డిగ్రీ కళాశాలల అభివృద్ధి కి ఇవి ఏమాత్రం సరిపోవు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక విశ్వ విద్యాలయాల పాలక మండల సమావేశాలు ఒక్కసారి కూడా జరుపలేదు. యూనివర్సిటీలని నీరుగార్చే విధంగా వ్యవహరించింది. బడ్జెట్ కేటాయింపుల్లోనూ విద్య వైద్య రంగానికి తీవ్ర అన్యాయం చేసిందని తల్లికి వందనం గత సంవత్సరం ఇవ్వాల్సినవి పూర్తి సాయిలో లబ్ది దారులకి ఇంకా నేటికీ అందివ్వలేదు. 80 లక్షల మందికి ఇవ్వాల్సి ఉండగా ఇప్పుడు బడ్జెట్ లో కూడా 67 లక్షల మందికే ఇస్తున్నట్లు అవాస్తవ గణాంకాలని కూటమి ప్రభుత్వం పేర్కొన్నది. అందుకు బడ్జెట్ లో కేవలం 9 వేల 668 కోట్ల రూపాయలు కేటాయించి లబ్ది దారుల్ని కుదించివేసింది. సంక్షేమ హాస్టళ్ళు, గురుకులాలకు చేసిన మూడు వందల కోట్ల రూపాయల కేటాయింపులు విద్యార్థుల సంక్షేమానికి ఏమాత్రం సరిపోవు. హాస్టళ్లలో విద్యార్థులు పౌష్టికాహారం అందక భోజనం చేయలేక పోతున్నారు. వైద్య సదుపాయాలు, కనీసం వసతులు లేని కారణంగా కలుషితమైన వాతావరణం వల్ల అనారోగ్యానికి గురై ఆసుపతుల పాలవుతున్నా కూడా ప్రభుత్వం స్పందించడం లేదు. చేసిన కేటాయింపులు విద్యార్థుల సంక్షేమానికి సరిపోవు. సాధారణ విద్యకి చేసిన 34 వేల 825 కోట్ల రూపాయలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దోహదపడవు. గత జగన్ ప్రభుత్వం హయాంలో నాడు, నేడుతో 32 వేల పాఠశాలల అభివృద్ధికి విశేషమైన కృషి జరిగింది. కూటమి సర్కారు బడ్జెట్ దీన్ని పక్కన పెట్టింది. ఆంగ్ల మాధ్యమం అటకెక్కింది. బాత్ రూమ్, మరుగుదొడ్ల నిర్వహణ, బైజుస్ కంటెంట్ పాఠాలని గాలికొదిలేసింది.విద్యా శాఖ మంత్రి లోకేష్ ని పొగడ్తలతో కీర్తించడమే పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రసంగం చేశారని విద్యారంగాన్ని గాలికొదిలేసి స్వల్ప కేటాయింపులు చేసి విద్యార్థుల్ని బడ్జెట్ కేటాయింపుల్లో మోసం, తీరని అన్యాయం చేసింది. బడ్జెట్ లో విద్యపై అరకొర కేటాయింపులు చేసి లోకేష్ కి జాకీలు ఎత్తే ప్రచారాన్ని కూటమి సర్కారు సాగిస్తుంది. బడ్జెట్ కేటాయింపుల్లో విద్యార్థులకి జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా కూటమి సర్కారుపై ఉద్యమిస్తూ పోరాటాలు సాగిస్తామని వైసిపి విద్యార్థి విభాగం రాయలసీమ వర్గం ప్రెసిడెంట్ వైసిపి యువనేత ప్రణయ్ రెడ్డి అన్నారు

## జిల్లా ప్రజా పరిషత్ ప్రధాన సమావేశ మందిరం నందు జయంతి వేడుకలు



అనంతపురం, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)
శ్రీ దామోదరం సంజీవయ్య గారి 105 వ జయంతి సందర్భంగా స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ప్రధాన సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. కార్యక్రమంలో మొదటగా దామోదరం సంజీవయ్య గారి చిత్ర పటానికి పుష్ప నివాళులు అర్పించారు, అనంతరం చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ నేటి తరం దామోదరం సంజీవయ్య గారిని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి దళిత ముఖ్య మంత్రిగా దామోదరం సంజీవయ్య గారు విశేష సేవలు అందించారని, తెలుగు, ఇంగ్లీషు లో అనర్గళంగా మాట్లాడగలిగిన వ్యక్తి, గొప్ప వక్త దామోదరం సంజీవయ్య గారని కొనియాడారు. తన విద్య, రాజకీయ ఎదుగుదలకు కులం, పేదరికం అడ్డుకాలేదని భావి తరాలకు దామోదరం సంజీవయ్య గారు ఒక ఉదాహరణగా నిలిచారని, భావి తరాలు వారి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల మెచ్చే బడ్జెట్ ఇది.. ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)
అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యమంత్రి అనంతపురం కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధిలో ఎక్కడా రాజీ లేకుండా ఈ ప్రభుత్వం ముందుకెళ్తోందని ఇందుకు నిదర్శనమే తాజా బడ్జెట్ అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ జనరంజకంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల అవసరాలు ఓ వైపు, రాష్ట్రాభివృద్ధి ఇంకో వైపు, యువత, రైతాంగం మరోవైపు సమ ప్రధాన్యతగా తీసుకుని బడ్జెట్ కూర్పు చేశారన్నారు. రాయలసీమ గ్లోబర్ హార్టికల్చర్ హబ్ కు 30వేల కోట్ల రూపాయలు కేటాయించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా సీమలో హార్టికల్చర్ పంటల సాగు పెరగడంతో పాటు వాణిజ్యం కూడా జోరందుకుంటుందన్నారు. ఇందులో అనంతపురం జిల్లా కేంద్రం కీలక భూమిక పోషించే అవకాశం ఉందన్నారు. హంద్రీనీవాకు ఈ బడ్జెట్ లో కూడా అధికంగా నిధులు కేటాయించడం వలన జిల్లాలో ఉన్న కీలక ప్రాజెక్టులన్నీ పూర్తవుతాయన్నారు. విద్యుత్ రంగానికి 14వేల కోట్లు, రోడ్లు, పోర్టు, ఎయిర్‌పోర్టులకు 13వేల 546 కోట్ల కేటాయింపులతో పట్టణాల్లో అభివృద్ధి వేగంగా కనిపిస్తుందన్నారు. పరిశ్రమలకు 3వేల 161 కోట్లు కేటాయించడం ద్వారా పారిశ్రామికీకరణ వేగంగా ఉంటుందన్నారు. జల్ జీవన్‌కు 4వేల కోట్లు వంటివి తాగునీటి సమస్య పరిష్కారానికి దోహదపడుతాయన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా మున్సిపల్ శాఖకు 14వేల 539 కోట్లు కేటాయించడం ద్వారా అనంతపురంకి నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాలన్నింటికీ బడ్జెట్ లో నిర్దిష్టమైన నిధులు కేటాయించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు

## రాయలసీమ స్థితిగతులను మార్చే రాష్ట్ర బడ్జెట్



పుట్టపర్తి, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)
ఏపీ కూటమి ప్రభుత్వం లో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా రంజక బడ్జెట్ అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి అభివర్ణించారు. రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ రాయలసీమ స్థితిగతులను మార్చే బడ్జెట్ అని కొనియాడారు. ముఖ్యంగా రాయలసీమను కరూర్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు మరియు రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు సుమారు 30 వేల కోట్లు బడ్జెట్లో కేటాయించడం ఎంతో అభినందనీయమని ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బడ్జెట్లో సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు అంతేకాకుండా వ్యవసాయానికి 12 172 కోట్లు అన్నదాత సుఖీభవ పథకానికి 6600 కోట్లు హార్టికల్చర్ కు 1123 కోట్లు పశు సంవర్ధక 1121 కోట్ల కేటాయించడం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. ఎస్సీ సంక్షేమానికి 20 644 కోట్లు ,ఎస్టి సంక్షేమానికి 9190 కోట్లు, బీసీ సంక్షేమానికి 51021 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి 690 కోట్లు మహిళా శిశు సంక్షేమానికి 4582 కోట్లు తల్లికి వందనం 9668 కోట్లు, జల జీవన్ మిషన్ కు 4000 కోట్లు ఎన్టీఆర్ వైద్య సేవకు 4000 కోట్లు గృహ నిర్మాణానికి 54 51 కోట్లు దీపం-2 కింద 2601 కోట్లు, గ్రామీణాభివృద్ధి కి రూ22941 కోట్లు,ఎన్టీఆర్ భరోసా సామాజిక సంక్షేమానికి 27 719 కోట్లు, విబిజీ రామ్ జీ ఉపాధి పథకానికి 8365 కోట్లు ,విద్యుత్ కు రూ13,934 కోట్లు కేటాయించి సామాజిక న్యాయానికి సంక్షేమానికి ఈ బడ్జెట్ లో పెద్దపీటవేశారని తెలిపారు. ఈ బడ్జెట్ రూపకర్తలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చంద్రబాబు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆలోచన మేరకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తీసుకొచ్చిన బడ్జెట్ ప్రజా రంజక బడ్జెట్ అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు

## ఓంశాంతి కేంద్రంలో మంచు శివలింగం ఏర్పాటు



యాడికి, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని బుగ్గ రోడ్డును ఆనుకొని ఉన్న ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం (ఓం శాంతి) కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రత్యేక ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించే విధంగా అమరనాథ్ మంచు శివలింగాన్ని (మాదిరిగా) ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. నేటి సాయంకాలం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 7 గంటల వరకు అమరనాథ్ శివలింగాన్ని భక్తులు, గ్రామ ప్రజలు దర్శించుకునే అవకాశముందని తెలిపారు. ఈ పవిత్ర దర్శనంతో భక్తులకు పరమశివుని అనుగ్రహం లభిస్తుందని, కావున ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. మహాశివరాత్రి సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ధ్యాన సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాశివుని కృపకు పాత్రుల కావాలని ఓం శాంతి కేంద్ర నిర్వాహకులు ఆకాంక్షించారు

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానము



యాడికి, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

యాడికి మండలము రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో శనివారం లక్ష్మి రామ్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాముడు, కుమార్, నాగేంద్ర, గోపాల్, ఆంజనేయులు సంయుక్తంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన కుటుంబ సభ్యులకు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి కృతజ్ఞతలు తెలిపారు

## జాతీయ స్థాయికి ఎంపికైన శ్రీ వివేకానంద హైస్కూల్ విద్యార్థిని షాహిన్



యాడికి, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని షాహీన్ జాతీయ స్థాయి వేదిక్ మ్యాథ్స్ పోటీలకు ఎంపికై అరుదైన ఘనతను సాధించారు. ఇటీవల నిర్వహించిన ప్రాంతీయ మరియు రాష్ట్రస్థాయి వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో అత్యంత వేగంగా గణిత సమస్యలను పరిష్కరించి తన ప్రతిభను చాటుకున్న షాహీన్, ఇప్పుడు దేశవ్యాప్త పోటీల్లో పాల్గొననున్నారు.

వచ్చే మార్చి నెలలో నిర్వహించనున్న జాతీయ స్థాయి వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో షాహీన్ పాల్గొని తన ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రంగారెడ్డి, అడ్మినిస్ట్రేటర్ ప్రతాప్ రెడ్డి, హెడ్ మిస్ట్రెస్ శైలజ, శిక్షకురాలు అపర్ణతో పాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. వేదిక్ మ్యాథ్స్ వంటి క్లిష్టమైన సబ్జెక్టులో జాతీయ స్థాయికి ఎంపికవ్వడం పాఠశాలకే కాకుండా యాడికి ప్రాంతానికే గర్వకారణమని వారు పేర్కొన్నారు. షాహీన్ సాధించిన ఈ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని, భవిష్యత్తులో మరిన్ని ప్రతిభావంతులను తయారు చేయడానికి పాఠశాల సిబ్బంది కృషి చేస్తుందని వారు తెలిపారు

## శివరాత్రికి ముస్తాబైన శివాలయాలు



యాడికి, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని యాడికి మండలంలోని పలు శివాలయాలు దివ్య కాంతులతో, పుష్పాల అలంకరణలతో అద్భుతంగా ముస్తాబయ్యాయి. మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ భోగ లింగేశ్వర స్వామి ఆలయం, కొండపైన వెలసిన శ్రీ విజయాంబికా సమేత బైరవలింగేశ్వర స్వామి ఆలయం, హైస్కూల్ గ్రౌండ్ వెనుక గల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయాలతో పాటు మండలంలోని ఇతర శివాలయాలన్నింటినీ ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో సుందరంగా అలంకరించారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకాలు, మహా జాగరణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. యాడికి మండలం కోనలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం నందు శివరాత్రి వేడుకలు ఘనంగా జరగనున్నాయి. భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసరాల్లో విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు, క్యూలైన్లు, భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.




## అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్స్ లో నేషనల్ లెవల్ కు ఎంపికైన వాగ్దేవి హైస్కూల్ విద్యార్థులు




యాడికి, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

విజయవాడలో శనివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి అబాకస్ మరియు వేదిక్ మ్యాథమెటిక్స్ పోటీ పరీక్షల్లో వాగ్దేవి హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాల ప్రతిష్టను రాష్ట్ర స్థాయిలో మరింత ఉన్నతంగా నిలబెట్టారు. నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, సమగ్ర విద్యార్థి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న వాగ్దేవి హైస్కూల్ మరోసారి తన విశిష్టతను చాటుకుంది. ఈ పోటీలలో ఎన్ నిత్యశ్రీ, కెభావిష్య, కె మనోగ్న, ఎస్ నరేష్, ఎస్ గౌతమ్, వి అక్షితలు నేషనల్ లెవెల్‌కు ఎంపికై పాఠశాలకు గౌరవం తెచ్చారని పాఠశాల కరస్పాండెంట్ రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. వీరిలో ఎన్ నిత్యశ్రీ, కె భావిష్య, కె మనోగ్న, ఎస్ నరేష్, వి అక్షితలు ప్రథమ బహుమతులను సాధించగా, ఎస్ గౌతమ్ ద్వితీయ బహుమతి పొందారు. తృతీయ బహుమతులను ఎం అవంతిక, ఐ నందిత, టి విన్యారెడ్డి, హసిని,టి గిరిజ, బి హిమశ్రీ, బి నందినిలు పొందారు. విద్యార్థులకు శిక్షణ అందించిన రాధా మేడంను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత, పాఠశాల విలువలే ఈ విజయానికి మూల కారణం. వాగ్దేవి హైస్కూల్ రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా తన ప్రతిభను చాటుకుంది అని తెలిపారు

## పి ఎం. (ఎల్ వి ఎం వై ) పెన్షన్ భద్రతా ఉచిత రిజిస్ట్రేషన్ శిబిరం




కూడేరు, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని పి. నారాయణపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ కుమ్మతి హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలోని ఆర్డీటీ స్కూల్ లో పి ఎం-ఎస్ వై ఎం మరియు పెన్షన్ పథకాలపై ఉచిత రిజిస్ట్రేషన్ శిబిరం నిర్వహించాం. ఈ-శ్రమ్ కార్డ్ ఉన్న అర్హులైన కార్మికులకు ఉచితంగా నమోదు చేయడం జరిగింది. లేబర్ అసిస్టెంట్ అధికారి సిబ్బందితో కలిసి పాల్గొని పి.నారాయణపురం గ్రామ పంచాయతీ నందు శర్మ యోగి పి ఏమ్-ఎస్ వై ఎం పిఎం ఎల్.వి ఏమ్ వై పెన్షన్ పథకాల రిజిస్ట్రేషన్ శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో అసంఘటిత కార్మికులైన దినకూలీలు మరియు చిన్న వ్యాపారులకు ఈ-శ్రమ్ కార్డ్ ఆధారంగా అర్హులైన వారికి ఉచితంగా పీఎం ఎస్ వైమ్ పథకంలో నమోదు చేయడం జరిగింది. 60 సంవత్సరాల వయస్సు తరువాత నెలకు ₹3,000 పెన్షన్ పొందే అవకాశం గురించి ప్రజలకు అవగాహన కల్పించబడింది. చిన్న వ్యాపారులకు పిఎం ఎల్విఎం వై పథకం ద్వారా పెన్షన్ భద్రత వివరించబడింది.అర్హులైన ఎస్సీ కాలనీ వాసులకు అక్కడికక్కడే ఉచిత రిజిస్ట్రేషన్ చేయబడింది.ఈ కార్యక్రమానికి అనంతపురం లేబర్ అసిస్టెంట్ అధికారి తమ సిబ్బందితో కలిసి హాజరై రిజిస్ట్రేషన్ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించి విజయవంతంగా నిర్వహించారు.గ్రామ పంచాయతీ తరఫున లేబర్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజే యడం జరిగింది.

## ఉదిరిపికొండ లో ప్రత్యేకంగా రెవెన్యూ గ్రామ సభ



కూడేరు, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామశీ లో శనివారం రోజున స్పెషల్ రెవిన్యూ గ్రామ సభ ను నిర్వహించారు. రెవిన్యూ అధికారులు లక్ష్మణ్ మరియు ప్రసాద్ లు హాజరు కావడం జరిగినది. రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ రైతులతో మాట్లాడుతూ ఈ గ్రామ సభ ముఖ్య ఉద్దేశ్యం రైతులు ఎదురుకుంటున్న భూ సమస్యలు పైన ఈ గ్రామ సభ ను నిర్వహించడం జరుగుచున్నదని తెలిపారు. అనంతరం స్థానిక రైతు పోల మహేష్ భూ సమస్య భూ సమస్యలను రీ సర్వే దృష్టికి తీసుకువచ్చారు.గత ప్రభుత్వం లో 365 మంది రైతుల సాగు భూములను తొలగించారని , అప్పటి నుండీ ఇప్పటి వరకు అనగా ఏడు సం గా రెవెన్యూ ఆఫిసు ల చుట్టూ తిరిగి తిరిగి అర్జీల ను ఇస్తూనే ఉన్నాము, జిల్లా లో గ్రీవెన్స్ డే మీ కోసం లో కూడా ఎన్నో అర్జీలను ఇచ్చుకున్నాము. అయ్యిన మా సమస్యలు తీరలేదు, మొన్నటికి మొన్న కూడా ఇలాగే అర్జీ లను ఆన్లైన్ చేయడం జరిగింది. ఇన్ని అర్జీలను ఇస్తూనే ఉన్నామని మా అర్జీలు అన్నీ ఎక్కడకు వెళ్లాయి అని అడగడం జరిగినది. రైతు అడిగిన ప్రశ్నకు రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ ఏడు సం లుగా ఈ సమస్య పైన రైతులు పోరాడుచుండడం మేరకు మాకు సమాచారం ఉందని, త్వరలో మన పంచాయతీ లో భూ సర్వే వస్తున్నది. అందులో తప్పుకుండ భూ సమస్యలు పరిష్కారం అవుతాయి ఆయన అన్నారు. గత ప్రభుత్వం లో కొందరికి సాగులో ఉన్న ఆన్లైన్ మా భూములను తొలగించారని రైతులు ఆవేదన చెందుతున్న విషయం మా దృష్టికి వచ్చిందని ప్రతి రైతు అర్హత మేరకు న్యాయం జరిగే విదంగా ఉన్నత రెవెన్యూ అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ అన్నారు. ఈ సమావేశం లో పోల మహేష్, వీరుపాక్షి, విరభద్ర, మహబూబ్ బాష. నరసయ్య, సుధాకర్ నాయక్, భం భం స్వామి,మీనుగా ఎర్రస్వామీ, వంశీ,, సుంకన్న, మల్లప్ప, భాస్కర్, రామాంజినేయులు తదితరులు రైతులు పాల్గొన్నారు.

## మాతా, శిశు మరణాలు జరగరాదు - నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### -జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

జిల్లాలో ఏ ఒక్క మాతా, శిశు మరణాలు జరగరాదని, ఇందులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో అక్టోబర్ - డిసెంబర్, 2025 లో జరిగిన మాతా, శిశు మరణాలపై త్రైమాసిక సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

ఈ సందర్భంగా డి.హీరేహాల్ పిహెచ్సి పరిధిలోని కురుబ కాలనీకి చెందిన తస్లిం భాను (24), వజ్రకరూర్ మండలం గడేహోతురు పిహెచ్సి పరిధిలో వై.కవిత (23), శెట్టూరు పిహెచ్సి పరిధిలోని అంబిక (17), బెలుగుప్ప పిహెచ్సి పరిధిలోని ఎం.గంగమ్మ (27), అనంతపురం నగరంలోని మంగళవారికాలనీ పిహెచ్సి పరిధిలోని డి.వాణి (23), కనేకల్లు మండలంలోని గరుడచేడు పిహెచ్సి పరిధిలోని గంగమ్మ (26)లకు సంబంధించి 6 మాతృ మరణాలపై కూలంకుశంగా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే నెలల్లో మాతృ మరణాలకు సంబంధించి ఒక కేసు దొరికినా ఎటువంటి దయాదాక్షిణ్యం చూపించమని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. గడేహోతురు పిహెచ్సి పరిధిలో వై.కవిత మాతృ మరణానికి సంబంధించి నర్స్, డాక్టర్, అనస్తిసియా డాక్టర్, డ్యూటీ డాక్టర్, గైనిక్, 108 సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సరైన సమయంలో తగిన చర్యలు తీసుకోవడం లేదని, సరిగా పనిచేయని అందరికీ మెమోలు జారీ చేయాలన్నారు. ఆస్పత్రిలో డ్యూటీ డాక్టర్లు ఆ సమయంలో ఎమర్జెన్సీ లేకపోతే డెలివరీ రూమ్ లో ఉండాలన్నారు. శెట్టూరు పిహెచ్సి పరిధిలోని అంబిక మరణానికి సంబంధించి అంగన్వాడి వర్కర్, హెల్పర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత సూపర్వైజర్ పై కూడా చర్యలు చేపట్టాలన్నారు. అనుమానిత కేసులపై హెల్త్ ఎడ్యుకేటర్లతో, వైద్య సిబ్బందితో పేషెంట్, వారి కుటుంబ సభ్యులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు.

- గర్భవతిగా నమోదైనప్పటి నుంచి ప్రసవం జరిగే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్క గర్భవతిని వారికి సంబంధించిన వైద్య సిబ్బంది ద్వారా డాక్టర్ ద్వారా సరైన సమయంలో పరీక్షలు, పౌష్టికాహార ఆవశ్యకత మరియు ప్రసవ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. టీనేజ్ ప్రెగ్నెన్సీలను, మూఢనమ్మకాలను ప్రజలలో నిర్మూలించాలని, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది ఐఇసి మెటీరియల్ ఉపయోగించి ఎలాంటి మాతా మరణాలు కలగకుండా విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిఐఓ నాగశశిభూషన్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి అరుణకుమారి, డిసిహెచ్ఎస్ డా.ఎల్లప్ప, గైనకాలజీ హెచ్ఓడి, ఆయా మెడికల్ అధికారులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు

## మహాశివరాత్రికి ముస్తాబు అవుతున్న శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం





కూడేరు, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం మహా శివరాత్రి కి ముస్తాబ్ అవుతోంది. మహాశివరాత్రి ని పురస్కరించుకొని శ్రీ పార్వతి పరమేశ్వరులకు ఉదయం నుండే విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అలాగే ఆదివారం రాత్రికి ఆలయంలో నందు స్వామివారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో జాగరణ ఆచరణ నిమిత్తం సుదూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్న సమాచారం మేరకు ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకే. రమేష్ బాబు, భద్రత ఏర్పాట్లతో పాటు భక్తులకు ఆలయం నందు అన్ని మౌలిక ఏర్పాట్ల (విద్యుత్, తాగునీరు లాంటి) సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అలాగే ఆదివారం ఉదయం నుండే ఆర్య వైశ్య పోనుగంటి సంఘం వారి ఆధ్వర్యంలో అన్నదాన సత్రం నందు అన్నదానం, మరియు అన్న ప్రసాద కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకే.రమేష్ బాబు తెలియజేశారు

## మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరివేక్షించిన డీఎస్పీ




ఆత్మకూరు, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల పరిధిలోని ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం పంపునూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం నందు మహాశివరాత్రి పురస్కరించుకొని శనివారం రోజున డీఎస్పీ మహబూబ్ బాషా, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న అనంతరం భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. భద్రతా ఏర్పాటల్లో భాగంగా డీఎస్పీ వెంట ఆత్మకూరు ఎస్సై గౌతమ్ వారి సిబ్బంది తో కలిసి శివరాత్రిని పురస్కరించుకొని ఆలయం నందు ఎటువంటి సంఘటనలకు తావు లేకుండా భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా జాగరణ నిమిత్తం భక్తులు సుదూర ప్రాంతాల నుంచి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధికి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్న సమాచారం మేరకు ఆలయ కార్య నిర్వహణ అధికారి బి బాబు ఆలయం నందు అన్ని మౌలిక ఏర్పాట్లను (విద్యుత్ త్రాగునీరు) లాంటి ఏర్పాట్లతో భక్తులకు ఎటువంటి అంతరాయం కలుగుకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు

## గుత్తి మండలం సేవాఘడ్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకలలో పటిష్ట చర్యలు చేపట్టండి



అనంతపురం, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

గుత్తి మండలం సేవాఘడ్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకలలో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ గారు ఆదేశించారు. ఈనెల 15 వ తేదీన జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆయన శనివారం సేవాఘడ్ ను సందర్శించి అక్కడి ఏర్పాట్లు, బందోబస్తును సమీక్షించారు. ఈ వేడుకలకు వివిధ రాష్ట్రాల నుండీ భారీగా ప్రజలు మరియు ప్రముఖులు విచ్చేస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వేడుకలలో పోలీసు అధికారులు, సిబ్బంది ఏమి చేయాలో ఏమి చేయకూడదో దిశానిర్ధేశం చేశారు. సిసికెమెరాలు, డ్రోన్ల పర్యవేక్షణ పక్కాగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ కు అంతరాయం కల్గకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ గారి వెంట గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, పలువురు సి.ఐ లు, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుతో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి భేటి



అనంతపురం, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటి అయ్యారు. బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఆయన ముఖ్యమంత్రితో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఈ సందర్భంగా అర్బన్ నియోజకవర్గంలో తాజా రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వివరించారు. పార్టీలో కొందరు వ్యవహరిస్తున్న తీరు మీద ప్రత్యేకంగా ప్రస్తావనకు వచ్చింది. ప్రతి ఒక్కరు పార్టీ లైన్ లో ఉండాలని, అందరూ క్రమశిక్షణగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారన్నారు. మరోవైపు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల సంబంధించి నిధులు కేటాయింపుపై ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు

## కళ్యాణదుర్గం నూతన మార్కెట్ చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టిన లక్ష్మి దేవి



కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)
కళ్యాణ్ దుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవిగారు సింగనమల మండలం వెస్ట్ సాపురం పంచాయతీలో 76వ బూతు నెంబర్ సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని 24 ఎన్నికల్లో మంచి మెజారిటీ వచ్చినది కాబట్టి రాబోయే ఎలక్షన్లలో కూడా మంచి విజయాన్ని సాధించాలని సందేశాన్ని తెలియజేయడం జరిగింది మరి ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ బండి పరశురాము పట్నం నగేష్.ఎక్స్ఎంపిటిసి కొల్లాయప్ప. డీలర్ చిన్న లింగన్న.జింకల వెంకట్ రమణ.బండి హరి డీలర్. మాజీ డీలర్ ప్రసాద్ సాకే శివ బ్యా ల్ల సూరి.తదితరులు పాల్గొన్నారు

## గుడిసె కృష్ణమ్మ ప్రజానాయకత్వానికి నిలువెత్తు నిదర్శనం



ఆదోని, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)
తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ అక్క నిజమైన ప్రజానాయకత్వానికి ప్రతీకగా నిలుస్తున్నారు.
"పదవి కాదు -- ప్రజల సేవే పరమ ధర్మం" అనే మహత్తర సిద్ధాంతంతో ఆమె ప్రతి కార్యకర్తకు, ప్రతి పౌరునికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు.
ఆపదలో తలుపు తట్టిన ప్రతి వ్యక్తి బాధను తన బాధగా స్వీకరించి, సమస్య పరిష్కారం అయ్యే వరకు వెన్నంటి నిలిచే నాయకత్వం ఆమెది. ప్రజల మధ్యే జీవిస్తూ, వారి నాడిని అర్థం చేసుకుంటూ, నమ్మకానికి చిరునామాగా మారారు. సేవలో నిబద్ధత...నాయకత్వంలో నిస్వార్థత...
ప్రజల పట్ల అంకితభావం...
ఇవే కృష్ణమ్మ అక్క బలం.
నిజమైన నాయకురాలు అంటే --- గుడిసె కృష్ణమ్మ అని ప్రజలు గర్వంగా చెబుతున్నారు.

## అంకెల గారడీ అంతా మోసం - శాలి దాదా గాంధీ రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ



అనంతపురం, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)
రాష్ట్ర ప్రభుత్వం 2026-27 సంవత్సరానికి రూ. 3.32,205 లక్షల కోట్ల అంచనాతో శనివారం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి 4శాతం నిధులు కేటాయింపులు చేయడం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం కనబడుతోందని కాంగ్రెస్ పార్టీ అనంతపురం నియోజకవర్గ దాదా గాంధీ విమర్శించారు. బడ్జెట్ కేవలం అంకెల గారడిగానే కొనసాగిందన్నారు. ప్రధానమైన పారిశ్రామిక వ్యవసాయ రంగాలను నిర్వీర్యం చేసినట్లు విమర్శించారు. పప్పు శనగ జొన్నలు మొక్కజొన్న టమోటా పత్తి, పండ్ల తోటలు ధరలు పడిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు ధరల స్థిరీకరణ నిధి కి 3వేల కోట్లు కేటాయించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తుంటే 500 కోట్లు మాత్రమే కేటాయించడం, వ్యవసాయ యాంత్రికరణ సబ్సిడీ పథకానికి,పంటలు బీమా కు నిధులు కేటాయింపు నామ మాత్రంగా కేటాయించి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఆదుకోవడానికి నిధులు కేటాయించకపోవడం అన్యాయం, ప్రస్తుత ఖరీఫ్,రబీలో మొక్కజొన్న, పప్పు సెనగ, మార్కెట్లో ధర లేక ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు నష్టానికి అమ్ముకున్న పరిస్థితిలో మాత్రం ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కాపాడుతున్నామని చెప్పడం చూస్తే హాస్యాస్పదంగా ఉన్నది 2025 సంవత్సరంలో 36 మంది రైతుల ఆత్మహత్యలు చేసుకున్నారంటే జిల్లాలో సాగునీటి రంగానికి ప్రధానంగా హంద్రీనీవా పూర్తి చేయడానికి అవసరాలకు తగ్గట్టు నిధులు కేటాయించకుండా రైతులను తీవ్ర నిరాశకు గురి చేశారు కావున బడ్జ్ ట్లో వ్యవసాయ రంగానికి. సాగునీటి రంగానికి నిధులు పెంచాలని డిమాండ్ చేస్తున్నది

## దామోదరం సంజీవయ్య జయంతి ఘనంగా నిర్వహణ



ఆదోని, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)
వైఎస్ఆర్సిపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఆదోని నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి సాయి ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు జరిగింది.
ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు బి. దేవా, కౌన్సిలర్ చలపతి మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తొలి దళిత ముఖ్యమంత్రిగా సేవలందించిన మహానేత అని పేర్కొన్నారు. అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని ఎదిరిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రాజకీయ చైతన్యం కలిగించిన నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచారని తెలిపారు.
ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయనపై అవినీతి ఆరోపణలు వచ్చినప్పటికీ, కర్నూలు జిల్లా పెద్దపాడు గ్రామంలోని ఆయన సాధారణ నివాసాన్ని చూసిన అధికారులు ఆశ్చర్యానికి గురైన ఘటనను గుర్తు చేశారు. అంతటి ఉన్నత పదవిలో ఉన్నప్పటికీ అత్యంత నిజాయితీ, సాధారణ జీవనం ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించిందన్నారు.
పేద ప్రజల సంక్షేమం కోసం పింఛన్ వ్యవస్థను ప్రవేశపెట్టిన దూరదృష్టి నాయకుడిగా ఆయనను అభివర్ణించారు. అన్ని వర్గాల ప్రజలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ సామాజిక న్యాయం సాధనకు కృషి చేసిన మహనీయుడి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏసోబు, కౌన్సిలర్ అశోక్, ప్రచార అధ్యక్షుడు పరిగణ నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి తాయన్న, ఇర్ఫాన్ భాషా, హరి, నిజాం యాసీన్ భాషా, తార్నాద్ బ్యాంక్ మల్లి, ఆర్.వి. బాబు, ఇంద్రనగర్ హనుమంతు, అంబేద్కర్ నగర్ నరేష్, నల్లారెడ్డి సూరి, గాజుల నాగరాజు, నారి సిద్ధ దినేష్, మనీ వెంకీ, పూర్ణ, ఎల్లప్ప, కోదండ, భాస్కర్, మలేకర్ గోవిందు, వెంకోబా, ఈరన్న, వీరాంజి, నాగప్ప తదితరులు పాల్గొన్నారు

## మునిసిపల్ కౌన్సిలర్ సాహెద్ అహ్మద్ ఆధ్వర్యంలో తాగునీటి నాణ్యతపై ప్రత్యేక పరీక్షలు



ఆదోని, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)
తాగునీటి నాణ్యతపై ప్రత్యేక పరీక్షలు వెంకటేశ్వర కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, ఖాజిగడ్డలో క్లోరిన్ టెస్టింగ్ నిర్వహణ ఈరోజు వెంకటేశ్వర కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, ఖాజిగడ్డ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి నాణ్యతపై ప్రత్యేకంగా క్లోరిన్ (వాటర్) టెస్టింగ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమం్హా= కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మునిసిపల్ కౌన్సిలర్ సాహెద్ అహ్మద్ సమక్షంలో మునిసిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగింది. నిర్వహించిన క్లోరిన్ పరీక్షల్లో తాగునీటిలో 0.6 జూజూఎ స్థాయి ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఇది తాగునీరు వినియోగానికి సురక్షితమని తెలిపారు. కాలనీవాసులకు శుద్ధమైన, సురక్షితమైన తాగునీరు అందించేందుకు మునిసిపల్ శాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం తమ ప్రథమ కర్తవ్యం అని ఈ సందర్భంగా సాహెద్ అహ్మద్ తెలిపారు.
ప్రజల ఆరోగ్య రక్షణే లక్ష్యం శుద్ధమైన తాగునీరు అందించడంలో మునిసిపాలిటీ కట్టుబడి ఉంది.




## ఆదోని జిల్లా సాధనకు జేపీసీ కమిటీకి రెడ్డి సంక్షేమ సంఘం నుంచి రూ.25 వేల ఆర్థిక సహాయం



ఆదోని, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)
తాగునీటి నాణ్యతపై ప్రత్యేక పరీక్షలు వెంకటేశ్వర కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, ఖాజిగడ్డలో క్లోరిన్ టెస్టింగ్ నిర్వహణ ఈరోజు వెంకటేశ్వర కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, ఖాజిగడ్డ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి నాణ్యతపై ప్రత్యేకంగా క్లోరిన్ (వాటర్) టెస్టింగ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమం్హా= కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మునిసిపల్ కౌన్సిలర్ సాహెద్ అహ్మద్ సమక్షంలో మునిసిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగింది. నిర్వహించిన క్లోరిన్ పరీక్షల్లో తాగునీటిలో 0.6 జూజూఎ స్థాయి ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఇది తాగునీరు వినియోగానికి సురక్షితమని తెలిపారు. కాలనీవాసులకు శుద్ధమైన, సురక్షితమైన తాగునీరు అందించేందుకు మునిసిపల్ శాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం తమ ప్రథమ కర్తవ్యం అని ఈ సందర్భంగా సాహెద్ అహ్మద్ తెలిపారు.
ప్రజల ఆరోగ్య రక్షణే లక్ష్యం శుద్ధమైన తాగునీరు అందించడంలో మునిసిపాలిటీ కట్టుబడి ఉంది.

## ఆదోని భాష్యం స్కూల్లో ప్రపంచ రక్తహీనత అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహణ



ఆదోని, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)
ఆదోని పట్టణంలోని భాష్యం--2 పాఠశాలలో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ ఆధ్వర్యంలో, ్గజూ మాచాని కవిత మేడం సమక్షంలో ప్రపంచ రక్తహీనత (అనీమియా) అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో రక్తహీనతపై అవగాహన పెంపొందించడం, సరైన పోషకాహారం అవసరాన్ని వివరించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఐ. గంగాధర్, డా. రేష్మ, డా. జి. మధుసూదన్, డా. బి. మనీషా పాల్గొని, రక్తహీనత కారణాలు, లక్షణాలు, నివారణ చర్యలు గురించి విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ప్రతి ఏడాది ఫిబ్రవరి నెలలో రక్తహీనతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని, ముఖ్యంగా చిన్నారులు మరియు మహిళల్లో రక్తహీనత ఎక్కువగా ఉండటం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వారు తెలిపారు. ఐరన్ సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవడం, శుభ్రత పాటించడం, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనీమియాను నివారించవచ్చని సూచించారు.
పాఠశాల ప్రిన్సిపాల్ రవి ప్రకాష్ మాట్లాడుతూ, విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను దూరం పెట్టవచ్చని పేర్కొన్నారు. అలాగే ఈ సందర్భంగా నిర్వహించిన అనీమియా ఎస్సే పోటీలో విజేతలైన విద్యార్థులకు డాక్టర్ గంగాధర్ స్వయంగా నగదు బహుమతులు అందజేసి అభినందించారు.
ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అంజి, హెచ్ఎం ఉమామహేశ్వరి, ఉపాధ్యాయులు రాహుల్, వీరేష్, రఘు తదితర బోధక సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించి, పోషకాహార ప్రాముఖ్యతను తెలియజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా దామోదరం సంజీవయ్య 105వ జయంతి వేడుకలు



ఆదోని, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)
ఎమ్మిగనూరు టౌన్‌లోని జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపకార్యాలయంలో నేడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి, భారతదేశపు తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య గారి 105వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ, కర్నూలు జిల్లా పెద్దపాడు గ్రామంలో జన్మించిన దామోదరం సంజీవయ్య గారు సామాజిక న్యాయం కోసం కృషి చేసిన మహానేత అని కొనియాడారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను రాబోయే రోజుల్లో జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. అలాగే కార్యకర్తలకు భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారుడు అంజినయ్య, జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల మాదిగ, జిల్లా కార్యదర్శి రత్నం మాదిగ, ఆదోని డివిజన్ అధ్యక్షులు ఎర్రన్న, ఎమ్మిగనూరు గౌరవాధ్యక్షులు పెద్ద ముష్టి అబ్రహం మాదిగ, నియోజకవర్గ అధ్యక్షులు శవల బుజ్జిబాబు మాదిగ, ప్రధాన కార్యదర్శి శవల సత్యానందం, నందవరం మండల ఇన్చార్జి చింపిరి చిన్న పోతప్ప, మండల ప్రధాన కార్యదర్శి శవల శాంతిరాజు, నాయకులు తాయన్న, పెద్దకడబూర్ మండల ఇన్చార్జి రవికుమార్ మాదిగ, మహిళా అధ్యక్షురాలు కదిరికోట పద్మక్క, టౌన్ ఇన్చార్జి కదిరికోట రాజు మాదిగ, టౌన్ ప్రధాన కార్యదర్శి సందెపోగు హనుమంతు మాదిగ, ఆదోని నియోజకవర్గ ఇన్చార్జి మాదాసుల రాజబాబు, ఆదోని మండల అధ్యక్షులు గుమ్మల రాజేంద్ర, మండల ప్రధాన కార్యదర్శి కపిటి సుధాకర్, ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు ఏనుగుబాల ఆదాము, మండల ప్రధాన కార్యదర్శి కందనాతి నాగరాజు, గోనెగండ్ల--నందవరం మండల నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మీరు చెప్పినట్లుగా హెడింగ్ హైలెట్‌గా, నీట్‌గా, పేపర్‌లో వేయడానికి రెడీ ఫార్మాట్లో తయారు చేశాను

## భారీ బడ్జెట్‌తో అభివృద్ధి పథంలో ఏపీ -- స్వర్ణాంధ్ర 2047 లక్ష్యానికి ప్రభుత్వం కట్టుబాటు
## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ గతి తిప్పేలా, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా నేడు ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఉందని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో దూసుకుపోయేలా బడ్జెట్‌లో కేటాయింపులు ఉన్నాయన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రూ.3,32,205 కోట్ల బడ్జెట్ ఏపీ ముఖ చిత్రాన్ని మార్చనుందని బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

ఈ సందర్భంగా బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ.. 2026-27 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న ప్రధాన కార్యక్రమాల గురించి వివరించారు. వీటిలో ప్రధానంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకునేలా బడ్జెట్ కొత్త కార్యక్రమాల అమలు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా వివిధ రంగాల అభివృద్ధి, మౌళిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక కేటాయింపులు ఉన్నాయన్నారు. రాయలసీమ గ్లోబల్ హార్టీకల్చర్ హబ్ -- రూ.30 వేల కోట్లు, 3 సిటీ ఎకనమిక్ రీజియన్లు-విశాఖ, అమరావతి, తిరుపతి, వీబీ జీ రాం జీ పథకం-రూ. 8,365 కోట్లు, ఏపీ వెల్త్ ఫండ్ -- రూ. 100 కోట్లు, నేతన్నలకు ఉచిత విద్యుత్-పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్ కు 200 యూనిట్లు ఇవ్వాలని నిర్ణయం. నేతన్నలకు ఉచిత విద్యుత్ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అమలు చేయనున్నట్లు తెలిపారు దీంతో లక్ష కుటుంబాలకు లబ్ది చేకూరనుందన్నారు.

ఇక పాఠశాలలు, హస్టళ్లల్లో మౌళిక సదుపాయాల కల్పన -- రూ. 1800 కోట్లు, ఎంఎస్ఎంఈలకు ప్రయోజనం కలిగేలా రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ు=వణూ (బిల్ డిస్కౌంటింగ్ విధానానికి డిజిటల్ ప్లాట్ ఫాం) అమలు, క్వాంటం కంప్యూటింగ్- రూ. 638 కోట్లు, దివ్యాంగులకు ఉచిత బస్ ప్రయాణం అమలు చేయనున్నట్లు బండారు శ్రావణి శ్రీ చెప్పుకొచ్చారు. పోలీసులకు 3 వేల కొత్త పోలీస్ వాహనాలను అందించనున్నట్లు తెలిపారు.

మొత్తం రూ.3,32,205 కోట్లతో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో సంక్షేమం -- 17 శాతం, విద్య -- 11 శాతం, ఆర్థికం -- 8 శాతం, పంచయతీరాజ్, గ్రామీణాభివృద్ధి -- 7 శాతం, వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమం -- 6 శాతం, జలవనరులు -- 6 శాతం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ -- 4 శాతం, విద్యుత్ రంగం -- 4 శాతం, వ్యవసాయం, అనుబంధ రంగాలు -- 4 శాతం, ఇతరాలు (హోం, ఆర్ అండ్ బీ, పరిశ్రమలు...) -- 15 శాతం కేటాయించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా శింగనమల నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని, ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు

## రాష్ట్ర అభివృద్ధి--సంక్షేమానికి దిశానిర్దేశం చేసే 2026--27 బడ్జెట్: రాయలసీమకు స్వర్ణావకాశాలు




ఆదోని, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026--27 బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే విధంగా ఉందని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ పేర్కొన్నారు.ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఉండటంతో పాటు రాష్ట్రాన్ని 2047 విజన్ దిశగా నడిపించే పునాది వే-స్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వం రాష్ట్రానికి అభివృద్ధి యుగాన్ని తీసుకువస్తుందని అన్నారు.
₹3,32,205 కోట్ల మొత్తం అవుట్‌లేతో రూపొందించిన ఈ బడ్జెట్‌లో పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, యువతకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించారని పేర్కొన్నారు. పాఠశాల విద్య, ఆరోగ్య సేవలు, గ్రామీణ--పట్టణ అభివృద్ధి, నీటి వనరులు, సాగు రంగాలకు భారీ కేటాయింపులు చేయడం రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు.రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు ₹30,000 కోట్ల పెట్టుబడి లక్ష్యం చారిత్రాత్మక నిర-్ణయమని పేర్కొంటూ, ఇది ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద పండ్లు--కూరగాయల ఉత్పత్తి, ప్రాసెసింగ్, ఎగుమతి కేంద్రంగా మార్చుతుందని చెప్పారు. ఆధునిక కోల్డ్ స్టోరేజ్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఎగుమతి కేంద్రాలు ఏర్పడి రైతు ఆదాయం పెరగడంతో పాటు యువతకు ఉపాధి, మహిళలకు పరిశ్రమల్లో అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.కర్నూలు జిల్లాకు డ్రోన్ సిటీ, ఈఎస్ఐ ఆసుపత్రి, అహోబిలం పర్యాటక అభివృద్ధి, హంద్రీ--నీవా ప్రాజెక్ట్ పూర్తి వంటి కీలక కేటాయింపులు రావడం జిల్లా అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తాయని అన్నారు.
గతంలో ఆర్థికంగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ బడ్జెట్ ద్వారా రాబోయే రోజుల్లో ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి ఇది కొత్త అవకాశాల దారిని తెరుస్తుందని తెలిపారు.
రాష్ట్ర మౌలిక సదుపాయాల అభివృద్ధికి రోడ్లు, పోర్టులు, ఎయిర్‌పోర్టుల కోసం భారీ కేటాయింపులు చేయడం వల్ల వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.
ఈ బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలిచి "వికసిత్ భారత్ -- స్వర్ణాంధ్ర" లక్ష్యాల సాధనకు కీలకంగా మారుతుందని గుడిసె ఆది కృష్ణమ్మ తెలిపారు

AP 4PG 15 - 2- 2026 SUNDAY qxp_Layout 1 15-02-2026 05:41 AM Page 4



# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర-ువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు-రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.


అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉ ంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస-్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే-సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉ ంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యురిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా-త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉ ంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్ మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com